# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఆగస్టు 6, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-





## మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా కృష్ణారెడ్డి?



### గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ ??

### నియోజక వర్గ ముఖ్య నేతలతో కృష్ణా రెడ్డి మంతనాలు

### చండూరు సభ సక్సెస్‌లో కృష్ణారెడ్డిది కీలకపాత్ర

( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి)

మునుగోడు అసెంబ్లీ స్థానాన్ని తిరిగి “చే” క్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావిస్తోంది. మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి, ఈనెల 21వ తేదీన బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే అభ్యర్థి ఎంపికపై కసరత్తుల పూర్తి చేసినట్లు తెలుస్తోంది. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని సంస్థాన్ నారాయణపురం మండలం, మల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చల్ల మల్ల కృష్ణారెడ్డి అభ్యర్థిత్వం వైపు పార్టీ నాయకత్వం మొగ్గుచూపుతోంది. చల్లమల్ల కృష్ణారెడ్డి కుటుంబం మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబంగా, పార్టీకి దన్నుగా నిలిచింది. కృష్ణారెడ్డి వ్యాపార రీత్యా హైదరాబాద్ లోని కొత్తపేట, గ్రీన్ హిల్స్ కాలనీలో స్థిరపడినప్పటికీ, నియోజకవర్గ ప్రజలతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తూ వస్తున్నారు. ఇక నియోజకవర్గ పరిధిలో పలు సామాజిక సేవా కార్యక్రమాలకు ఆయన తన వంతు ఆర్థిక చేయూతను అందిస్తూ, తన సేవా గుణాన్ని చాటుకుంటున్నారు . ఆర్థికంగా స్థితిమంతుడైన చల్లమల్ల కృష్ణారెడ్డిని, ఉప ఎన్నికలో అభ్యర్థిగా బరిలోకి దించితే, బిజెపి, టిఆర్ఎస్ అభ్యర్థులను దీటుగా ఎదుర్కొని విజయం సాధించగలరని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావిస్తుంది. దానిలో భాగంగానే చండూరు సభ విజయవంతం చేసే బాధ్యతలను పార్టీ నాయకత్వం, చల్లమల్ల కృష్ణారెడ్డికి అప్పగించగా, ఆయన తనకు అప్పగించిన బాధ్యతలను విజయవంతం చేసి చూపించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించగానే, టిపిసిసి నాయకత్వం రంగంలోకి దిగి ఇప్పటికే మదు యాష్కి గౌడ్ నేతృత్వంలో స్ట్రాటజీ కమిటి ని ఏర్పాటు చేయడంతో పాటు, చండూరులో బహిరంగ సభను ఏర్పాటు చేసి కాంగ్రెస్ శ్రేణుల్లో మనో ధైర్యాన్ని నింపే ప్రయత్నాన్ని చేసింది. కాంగ్రెస్ క్యాడర్ కూడా, పార్టీ నాయకత్వం పిలుపునందుకొని చండూరు బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి రావడమే కాకుండా, ఒకవైపు వర్షం పడుతున్న, సభాస్థలి నుంచి కాంగ్రెస్ శ్రేణులు కదలకపోవడం పరిశీలిస్తే, పార్టీ పట్ల వారికి ఉన్న అంకిత భావాన్ని , పార్టీని కాదనుకొని వెళ్తున్న రాజగోపాల్ రెడ్డి పై ఆగ్రహాన్ని తెలియజేస్తుంది.



## మునుగోడు తీర్పు దేశమంతా వినిపించాలి

- రాజగోపాల్ చరిత్రహీనుడు
- కాంగ్రెస్‌ని మోసగించిన నయవంచకుడు
- సోనియాను ఈడీ వేధిస్తుంటే షా పక్కన చేరాడు
- ఆయనను మునుగోడు గడ్డపై పాతిపెట్టాలి
- అభివృద్ధి కోసమే రాజీనామా చేస్తే కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తానని చెప్పాల్సింది
- 90 వేల ఓటర ల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టాడు

### చండూరు సభలో రాజగోపాల్‌పై రేవంత్ ధ్వజం

నల్లగొండ : మునుగోడు ఎమ్మెల్యే, త్వరలో బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నీచుడు, దుర్మార్గుడు, కమీనే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి నయవంచన చేసిన రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు గడ్డపై పాతిపెట్టాలని, వచ్చే ఉప ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి మునుగోడు నియోజకవర్గంలోని చండూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగసభ నిర్వహించారు. ఈ సభనుద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మను ఈడీ అధికారులు వేధిస్తూ అవమానిస్తుంటే కాంగ్రెస్ కార్యకర్తలు, దేశం మొత్తం కదం తొక్కుతుంటే కలిసిరాని నీచుడు, దుర్మార్గుడు, కాంట్రాక్టర్, కమీనే, కుత్తేగాడు అయిన రాజగోపాల్‌రెడ్డి అమిత్‌షా పక్కన చేరి రూ.21 వేల కోట్ల కాంట్రాక్టులకు మునుగోడు నియోజకవర్గంలోని 90 వేల మంది ఓటర్ల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాడు” అని ధ్వజమెత్తారు. నిజాం నవాబులను ఎదిరించి రజాకార్ల మూకలను తరిమికొట్టిన చరిత్ర ఈ ప్రాంత ప్రజలకు ఉందని, ఇక్కడ ఎగిరితే ఎర్ర జెండా.. లేదంటే కాంగ్రెస్ జెండా ఎగిరిందని అన్నారు. అధికారంలో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయనుకుంటే కమ్యూనిస్టు జెండా ఎగిరి ఉండేదా? అని ప్రశ్నించారు. 2018 ఎన్నికల్లో పాల్వాయి స్రవంతికి ఇవ్వాల్సిన టికెట్‌ను రాజగోపాల్‌రెడ్డికి ఇస్తే ఆమె ఇంటింటికీ తిరిగి ఆయనను గెలిపించారని గుర్తు చేశారు. చరిత్రహీనుడైన రాజగోపాల్‌రెడ్డి నమ్మిన నాయకత్వాన్ని నయవంచన చేసి అమిత్‌షా పక్కన చేరాడని దుయ్యబట్టారు.

## కోమటిరెడ్డి సోదరుల ఔట్

## కంచర్ల బ్రదర్స్ ఇన్?



### ఇదే కాంగ్రెస్ నాయకత్వం వ్యూహామా?



### కోమటిరెడ్డి బ్రాండ్‌ను చెరిపేసి... కంచర్ల మార్క్ కోసం ప్రయత్నాలా?







## వెంకట్ రెడ్డికి పొగ పెడుతున్నారా?

### పార్టీని వీడేది లేదన్న కోమటిరెడ్డి

### అయినా పార్టీ లో ఉంటే.. ఉండు లేకపోతే వెళ్ళమనడం అర్థ రహితం

### అద్దంకి వ్యాఖ్యల వెనుక మర్మం ఏమిటి?

(వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి)

భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వర్గీయులు పోమ్మన లేక పొగ పెడుతున్నారా? అంటే పొలిటికల్ సర్కిల్స్ లో అవుననే సమాధానం వినిపిస్తోంది. చండూరు బహిరంగ సభలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని ఉద్దేశించి, టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలిప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో తనకున్న రాజకీయ వైరాన్ని దృష్టిలో పెట్టుకునే అద్దంకి దయాకర్ , ఆయన్ని వ్యక్తిగత లక్ష్యంగా చేసుకుని నోరు జారినట్లు స్పష్టమవుతుంది. పార్టీలో చోటు చేసుకున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలను తనకు అనుకూలంగా మలుచుకుని అద్దంకి దయాకర్, వెంకట్ రెడ్డి పై విమర్శలు గుప్పించారన్న వాదనలు లేకపోలేదు. ఒక వైపు తాను సుశిక్షితుడైన కాంగ్రెస్ నాయకుడిని, పార్టీ వీడేది లేదని కోమటిరెడ్డి నెత్తి నోరు బాదుకుంటుంటే... మరొకవైపు పార్టీలో ఉంటావా?, బయటకు వెళ్తే వెల్లు అని దయాకర్ పేర్కొనడం వెనక నున్న మర్మం ఏమిటన్నది బహిరంగ

(మిగతా 3వ పేజీలో)


## జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

వార్త మిర్రర్ తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావాలి. అర్హత, అనుభవం బట్టి వేతనం ఉంటుంది. ఇతర వివరాలకు సంప్రదించండి

సంప్రదించండి
ఉప్పల వెంకటేష్
నెట్ వర్క్ ఇంచార్జ్, వార్త మిర్రర్ డైలీ
9949222450

# సేంద్రీయ వ్యవసాయ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



### యువ రైతు కళ్లెట్ల అరుణ్ సాగర్

నల్లగొండ. వార్త మిర్రర్ న్యూస్ : మర్రిగూడ మండలం నల్లగొండ జిల్లా మా ప్రాంతం కరువు ఫ్లోరైడ్ తో ఇబ్బంది పడుతుంది అయినా వ్యవసాయదారిత గ్రామాలే కానీ మందులు రసాయనాలు లేకుండా ఏ పంట పండించడం లేదు అందుకే ప్రజలంతా ఏదో ఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు ఇలాంటి వాటికి చరమగీతం పాడాలంటే నాణ్యమైన ఆహారమే శ్రేయస్సు కరం అందుకే సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి నిరూపించాలనుకున్న గ్రామ భారతి సంస్థ లో అనేక విధానాలను అధ్యయనం చేశాను అయితే జీవామృతం బ్రహ్మాస్త్రం వంటి వాటితోనే అధిక దిగుబడిని సాధిస్తున్నాం మొదట మా ఊర్లో అందరూ అవమానించారు మన ఊర్లో ఇలాంటివి చెల్లమన్నారు దిగుబడి రాదన్నారు నిజంగానే రెండేళ్లు వరకు దిగుబడి తక్కువగానే ఉంది ఆ తర్వాత భూమి స్వభావం మారింది ఇప్పుడు వాళ్లకంటే ఎక్కువ దిగుబడి సాధ్యమవుతుంది వాళ్ల బియ్యాన్ని కిలోలు 25 నుంచి 30 వరకు అమ్ముతున్నారు. మేము కిలో 60కి పైగా పలుకుతోంది అది కూడా మేము మా బంధువుల మిత్రులకి విక్రయిస్తున్నాం సేంద్రియ పద్ధతిలో పండించిన బియ్యాన్ని కార్పొరేట్ కంపెనీలు 200 వరకు అమ్ముతున్నాయి మేము వరి తో పాటు మొక్కజొన్న కూడా ఇదే విధానంతో పండించిన మా ఊరంతేటిని సేంద్రియ వ్యవసాయం చేసేటట్లుగా చేయాలని లక్ష్యంతో ఈ పని చేస్తున్నాం . కల్లెట్ల అరుణ్ సాగర్ యువరైతు మర్రిగూడ మండలం కొట్టాల గ్రామం.

## మునుగోడులో కాంగ్రెస్ సత్తా చూపిస్తాం :పోల గోని సైదులు



మునుగోడు.వార్త మిర్రర్ : వచ్చే ఉప ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుని కాంగ్రెస్ సత్తా ఏమిటో చూపిస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోల గోని సైదులు అన్నారు శుక్రవారం చండూర్ లో జరిగిన కాంగ్రెస్ సభకు పోకండి ఎంపీటీసీ పరిధి ఊకోండి సింగారం గ్రామాలనుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలకు నియంతృత్వ రాజకీయాలకు మధ్యన మునుగోడు ప్రజలు నలిగిపోతున్నారు అన్నారు ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు మండలంలోని పలు గ్రామాల నుండి ర్యాలీగా కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు

# 8న చౌటుప్పల్‌లో బీజేపీ బహిరంగ సభ

### సభకు పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయండి

### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి.



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రంలో సర్వేలు గ్రామంలో భారతీయ జనతా పార్టీ సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు జక్కలి విక్రమ్ యాదవ్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి,అందెల శ్రీరాములు యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ తలపెట్టిన మూడవ విడత ప్రజాసంఘాల యాత్ర యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో ప్రారంభమై ఎనిమిదవ తేదీన చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి చేరుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని భారీ బహిరంగ సభను మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి,ఏడెట్ల శ్రీనివాస్ రెడ్డి,గంటా నర్సింగ్ రావు,భాస్కర నరసింహ,దాసోజు వెంకటాచారి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ,తంగళ్ళ సత్తయ్య,చక్కటి బిక్షం,నందగిరి జగత్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,బిజెపి అధికార ప్రతినిధి రాజు గౌడ్,ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్,నరేందర్ నాయక్,సురేందర్ నాయక్,యాదయ్య గౌడ్, కుమార్ గౌడ్, రవీందర్ గౌడ్ ,గుండు రాజు, కట్కూరి భాస్కర్ కిరణ్,తెలియాల శీను మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కల్పన, భుజ శీను,గుండ మల్లేష్ యాదవ్, దామోదర్, లింగస్వామి, విజయ్, మల్లేష్, జంగారెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలోని గుడి గుట్ట అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో ఘనంగా వరలక్ష్మి వ్రతాలు కుంకుమార్చన కార్యక్రమాలు శంకరానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ ప్రజలు భక్తులు కుంకుమార్చన లో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.పూజా కార్యక్రమాలు అనంతరం వచ్చిన గ్రామ మహిళలకు శంకరానంద స్వామి ప్రతి ఒక మహిళకు వాయినాలు అందించి ఆశీర్వదించారు అలాగే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# పోచంపల్లిలో చేనేత దినోత్సవ సభను విజయవంతం చేయండి



### బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్: చేనేత దినోత్సవం సందర్భంగా పోచంపల్లి లో జరిగే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ అన్నారు.మండల కేంద్రంలో చేనేత సహకార సంఘానికి ఆయన విచ్చేసి సందర్శించి మాట్లాడుతూ చేనేత దినోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కి స్వాగతం పలకాలని ఆయన అన్నారు.ఈ యొక్క సభకు చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సూరపల్లి శివాజీ, వంగరి రఘు,సంగిశెట్టి లక్ష్మీనారాయణ, పిట్టల శ్రీను, బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గొల్లూరి యాదగిరి,బీజేవైఎం మండల అధ్యక్షులు బద్దం గిరి, కొమ్మిశెట్టి ఎలమంద తదితరులు పాల్గొన్నారు



## తగ్గిన ద్విచక్ర వాహనాల అమ్మకాలు!

దేశవ్యాప్తంగా రిటైల్‌లో వాహన అమ్మకాలు జూలైలో 14,36,927 యూనిట్లు నమోదయ్యాయి. 2021 జూలైతో పోలిస్తే ఇది 8 శాతం తగ్గుదల. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఎఫ్ఏడీఏ) ప్రకారం.. క్రితం ఏడాదితో పోలిస్తే గత నెలలో ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 5 శాతం తగ్గి 2,50,972 యూనిట్లకు వచ్చి చేరాయి. ద్విచక్ర వాహనాలు 11 శాతం తగ్గి 10,09,574 యూనిట్లుగా ఉంది. ట్రాక్టర్ల అమ్మకాలు 28 శాతం పడిపోయి 59,573 యూనిట్లకు వచ్చి చేరాయి. త్రిచక్ర వాహనాలు 80 శాతం అధికమై 50,349 యూనిట్లకు, వాణిజ్య వాహనాలు 27 శాతం దూసుకెళ్లి 66,459 యూనిట్లకు పెరిగాయి.



## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ కే.యశోద విచ్చేసి ముర్రుపాలు, తల్లిపాల గురించి అవగాహన కల్పిస్తూ ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం వలన బిడ్డ కు రోగ నిరోధక శక్తి బిడ్డకు పెరుగుతుంది.అలాగే తల్లికి రొమ్ము క్యాన్సర్ గర్భాశ క్యాన్సర్ రాకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ డి.మంజుల,బి.అరుణ, తల్లులు, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన నారబోయిన రవి ముదిరాజ్

మునుగోడు, వార్తా మిర్రర్ : మునుగోడు మండల, కొంపల్లి గ్రామంలో ఎస్.సి కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా 10,116 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన తెరాస రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామి గౌడ్ , మాజి సర్పంచ్ జీడిమెట్ల నర్సింహా , జీడిమెట్ల మల్లేష్ , పిచ్చయ్య , వెంకటయ్య , సురేష్ , సైదులు , బిక్షం , మల్లయ్య , సైదులు , నాగార్జున , శివ కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ దేవాలయానికి భూమి పూజ చేసినా మార్కెట్ కమిటీ సలదరుడు బల్లి శ్రీనివాస్ గుప్తా

వార్త మిర్రర్ జవహర్ నగర్ : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ రేణుక ఎల్లమ్మ కూరగాయల మార్కెట్ ఆవరణలో రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేసిన మార్కెట్ కమిటీ ముఖ్య సలహాదారులు తెరాస పార్టీ సీనియర్ నాయకులు బల్లి శ్రీనివాస్ గుప్తా. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క కూరగాయల వ్యాపారులు దినదినంగా అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్క చిరు వ్యాపారులు దైవచింతన అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో. మూడవ డివిజన్ తెరాస పార్టీ నాయకులు. వెంకట్ నరసయ్య, పోలాస కిరణ్ కుమార్, జడల బాలకృష్ణ, కమిటీ అధ్యక్షులు. భైరపాక మహేందర్, ఉపాధ్యక్షులు జంగ అంజయ్య,తోటకూర రాములు,కార్యదర్శులు. కనకయ్య, విజేందర్, అరుణ్ కుమార్,సువార్త,మహేందర్, సభ్యులు. వెంకటేష్ కృష్ణ మల్లేష్ బాలస్వామి మల్లయ్య రమాదేవి సుశీల భాగ్య అంజమ్మ యాదమ్మ పద్మ, రమక్క ,వినోద. అమృత, చంద్రమ్మ,అందాలు, సుందర్ పాల్గొన్నారు.



## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి ఎమ్మెల్యే సీతక్క

మునుగోడు.వార్త మిర్రర్ : గత రెండు రోజులుగా వీఆర్ఏలు తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం నిరంకుశ పాలనకు నిదర్శనమని ములుగు ఎమ్మెల్యే సీతక్క విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు ఆమె మద్దతు తెలిపారు ఈ సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలుపరచడం దారుణమన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ శాఖకు అత్యంత కీలకమైన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. వీఆర్ఏల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందన్నారు నియంత పోకడలు పోతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల చేతిలో చావు దెబ్బ తినడం ఖాయం అన్నారు భవిష్యత్తులో తెలంగాణలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సూర్యపేట నియోజకవర్గ ఇంచార్జ్ పటేల్ రమేష్ రెడ్డి మాజీ ఎంపీపీ పోల గోని సత్యం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మేకల రామస్వామి ఎంపీటీసీ సభ్యులు పోల గాని సైదులు వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు చింతపల్లి మల్లయ్య ప్రధాన కార్యదర్శి గురిజ నరసింహ కోశాధికారి పోగుల లింగస్వామి పో కన్వీనర్లు నరేందర్ మోగుదాల నరసింహ ధన సూర్య ముత్తయ్య రామలింగం తదితరులు పాల్గొన్నారు

## కేబుల్ టీవీ ఆపరేటర్ లు బిఎస్ఎన్ఎల్ సంస్థతో కలిసి పని చెయ్యాలి

చౌటుప్పల్ వార్త మిర్రర్: భారత ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ లోకి లోకల్ కేబుల్ టీవీ ఆపరేటర్ లను టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు గా భాగస్వామ్యం అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఉమ్మడి నల్లగొండ టెలికాం జి ఎం మహేంద్ర రౌతు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేబుల్ టీవీ ఆపరేటర్ లు బిఎస్ఎన్ఎల్ సంస్థతో కలిసి పని చేయాలన్నారు.ఈనెల 06వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు చౌటుప్పల్ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం లో జరిగే ఎల్ సి ఓ సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రతి కేబుల్ ఆపరేటర్ హాజరుకావాలని కోరారు.ఆయన వెంట డిప్యూటీ జనరల్ మేనేజర్ రవి ప్రసాద్,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రవి ప్రసాద్,అంజయ్య,సబ్ డివిజినల్ ఇంజనీర్ జీవన్ లాల్ పాల్గొన్నారు.



## చండూర్ సభకు తరలిన లక్కారం కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ వార్త మిర్రర్: లక్కారం గ్రామం చౌటుప్పల్ మున్సిపాలిటీ 7&8 వార్డుల నుండి పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను ఉద్దేశించి మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఎవరికి టికెట్ ఇచ్చినా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లందగిరి భీమయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసర్ల నర్సిరెడ్డి,పాశం కృష్ణ, గౌడుగు లక్ష్మయ్య,ఆకుల యాదిరెడ్డి,లందగిరి రాములు,కానుగు శంకరయ్య, లందగిరి యాదయ్య, దేశట్లబిక్షపతి,ఎర్ర స్వామి,కృష్ణయ్య,పాశం లింగస్వామి,పాశం యుగేందర్, సునీల్, పాశం రాజు,ఎర్ర శంకర్,బద్రి గాలయ్య,బద్రి బాలరాజ్ యాదయ్య, శ్రీనివాస్, శివయ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా గెలిపించాలి : సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



చండూరు, వార్త మిర్రర్ : కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా మునుగోడు లో మరొకసారి కాంగ్రెస్ పార్టీ కి ఓట్లేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని మీ అందరినీ కోరుతున్నానని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. మునుగోడు నియోజకవర్గం చండూరులో ఏర్పాటు చేసిన ఈనాటి ఈ సమావేశం ఒక ప్రత్యేక సమయం లో ఏర్పాటు చేయడం జరిగిందన్న ఆయన , మునుగోడు గడ్డ కాంగ్రెస్ అడ్డా అని అన్నారు. ఇక్కడ అనేక పర్యాయాలు కాంగ్రెస్ ని గెలిపించారు. అలాగే మరోసారి కాంగ్రెస్ ని గెలిపించుకోడానికి ఏర్పాటు చేసిన సమావేశం....ఇదని చెప్పారు. మీ అందరి ఉత్సాహం, ఉరకలు చూస్తే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ను గెలిపించడానికి మీరు సిద్ధంగా ఉన్నారని, మిమ్మల్ని చూస్తే అర్థమైతుందన్నారు. ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నల్లగొండ ప్రజలు పోరాడారని బట్టి విక్రమార్క గుర్తు చేశారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నిలబెట్టి గెలిపించిన మీ అందరి కోసం మేము ఉన్నాం అని చెప్పడానికి ఇక్కడకు వచ్చామని తెలిపారు.




## కోమటిరెడ్డి సోదరుల ఔట్

# కంచర్ల బ్రదర్స్ ఇన్?





(వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి)

పోయిన చోటే వెతుక్కోవాలన్నది పెద్దల నానుడి. అందుకే ఏ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తన నాయకత్వాన్ని ప్రశ్నించారో, ఆ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే తన రాజకీయ చాణక్యాన్ని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రదర్శించబోతున్నారా? అంటే అవుననే రాజకీయ వర్గాల నుంచి సమాధానం వినిపిస్తుంది. టిపిసిసి అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి, తనకు మింగుడు పడని కోమటిరెడ్డి సోదరులలో ఒక్కరు ఇప్పటికే పార్టీకి రాజీనామా చేయగా, ఇక ఎంపీ , పార్టీ స్టార్ క్యాంపెయినర్ బయటకు పంపేందుకు రేవంత్ వర్గీయులు ప్రయత్నాలను చేస్తున్నారు. కోమటిరెడ్డి సోదరులు పార్టీని వీడినా తమకు నష్టం లేదని భావిస్తున్న రేవంత్ వర్గీయులు, కోమటిరెడ్డి సోదరులిద్దరూ కాంగ్రెస్ ను వీడితే, ఆ స్థానాన్ని టిఆర్ఎస్ లో కొనసాగుతున్న కంచర్ల బ్రదర్స్ తో భర్తీ చేయాలన్నది రేవంత్ వర్గీయుల వ్యూహంగా కనిపిస్తోంది. 2018 లో నల్లగొండ అసెంబ్లీ నుంచి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై కంచర్ల భూపాల్ రెడ్డి విజయం సాధించగా, రానున్న ఎన్నికల్లో మునుగోడు నుంచి తెరాస టికెట్ ను దక్కించుకొని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై విజయం సాధించాలన్న లక్ష్యంతో కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు, కృష్ణారెడ్డి మునుగోడు నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలకు చేరువయ్యేందుకు తన సొంత నిధులను ఖర్చు చేస్తున్నారు. రేవంత్ తో కంచర్ల బ్రదర్స్ కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. గతంలో తనకు ఉన్న సన్నిహిత సంబంధాలను ఆసరాగా చేసుకుని వారిని పార్టీలోకి ఆహ్వానించాలన్నది రేవంత్ తో పాటు, ఆయన వర్గీయుల స్కెచ్ గా కనిపిస్తుంది. చూడాలి మరి... వెంకట్ రెడ్డి పార్టీని వీడితే కానీ, కంచర్ల సోదరులు కాంగ్రెస్ లో చేరేది లేనిది తేలనుంది.

## కేసీఆర్‌ను చెట్టుకు కట్టేసి.. మూసీ నీటితో స్నానం చేయించాలి



యాదాద్రి/బీబీనగర్ : మూసీ నదిని రూ.4 వేల కోట్లతో ప్రక్షాళన చేస్తానని, హుస్సేన్‌సాగర్‌ను కొబ్బరినీటిలా మారుస్తానని చెప్పి.. సీఎం కేసీఆర్ మాట తప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. సీఎంను చెట్టుకు కట్టేసి మూసీ నీటితో స్నానం చేయించాలని, అప్పుడైనా మూసీ ప్రక్షాళన చేస్తారేమోనని వ్యాఖ్యానించారు. ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా నాలుగో రోజు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం భట్టుగూడెం నుంచి భూదాన్ పోచంపల్లి మండలానికి సంజయ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టుగూడెం–పెద్దరావులపల్లి మధ్య ఉన్న మూసీ వంతెన వద్ద కాలుష్యంతో విషతుల్యమై కంపుకొడుతున్న మూసీ జలాలను, పంట పొలాల్లో వేసిన వరినాట్లను ఆయన పరిశీలించారు. మూసీ కాలుష్య నీటిని బాటిళ్లలో పట్టి చూపిస్తూ పరివాహక ప్రాంత ప్రజలు తమ బాధలను వివరించారు. అనంతరం పెద్దరావులపల్లిలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో గ్రామస్థులు మాట్లాడుతూ.. మూసీ నీటి కారణంగా తినే తిండి, గాలి, నీరు అంతా కలుషితమైందని, తమ ప్రాంతాల్లో పెళ్లి చేద్దామంటే అమ్మాయిని ఇచ్చేందుకు కూడా ఎవరూ ముందుకు రావడంలేదని వాపోయారు. "మూసీని ప్రక్షాళన చేస్తానన్న సీఎం కేసీఆర్ ఈసారి మీ వద్దకు వస్తే చెట్టుకు కట్టేసి మూసీ నీటితో స్నానం చేయించండి. ఫినాయిల్ పోసి కడగండి. అప్పటికైనా బుద్ధి వచ్చి మూసీ ప్రక్షాళన చేస్తాడేమో" అని సంజయ్ వ్యాఖ్యానించారు. మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.4 వేల కోట్లు కేటాయిస్తామన్నారని, సబర్మతి నది తరహాలో సుందరీకరిస్తామన్నారని, కానీ.. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పరిశ్రమల వ్యర్థాలను మూసీలో కలుపుతున్నారని, దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేసీఆర్ మాత్రం తన 300 ఎకరాల ఫాంహౌసకు 200 కిలోమీటర్ల దూరం నుంచి కాళేశ్వరం నీళ్లను రప్పించుకున్నారని, ఇందుకు రూ.1.30 లక్షల కోట్లు ఖర్చు చేశారని ధ్వజమెత్తారు.

## కాంగ్రెస్‌కు దాసోజు గుడ్‌బై



హైదరాబాద్: రేవంత్‌రెడ్డి తన సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని ఒక మాఫియాగా నడిపిస్తున్నారని, కేవలం వ్యక్తిగత ఇమేజ్ కోసం పాకులాడుతున్నాడని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి, పార్టీ ద్వారా సంక్రమించిన పదవులకు రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం సాయంత్రం ఆయన ప్రకటించారు. ఈ సందర్భంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలోనే మండిపడ్డారాయన. "రేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్ పదవిని ఫ్రాంచైజీలా తెచ్చుకున్నారు. ప్రతి నియోజవర్గంలో ముగ్గురు లేదంటే నలుగురిని ప్రోత్సహిస్తూ సొంత ముఠా తయారు చేసుకుంటున్నారు. ఏదో ప్రైవేట్ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లా పార్టీని నడుపుతున్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ అయిన తర్వాత కులం, ధనంతోనే పార్టీలో రాజకీయం నడుస్తోంది. రేవంత్ వద్ద ఎల్1, ఎల్2 దర్శనాలు ఉన్నాయి. తెలంగాణ కాంగ్రెస్‌లో అగ్రకులాల దురహంకారం నడుస్తోంది. సగటు కాంగ్రెస్ కార్యకర్తల ఆశలను రేవంత్ నీరుగారుస్తున్నారు. అహంకారపూరిత రాజకీయాల వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్‌కు దూరం అవుతున్నారు. రేవంత్ నేతృత్వంలో పార్టీలో అరాచకం నడుస్తోంది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేస్తున్నాడు. ఏఐసీసీ నేతలు సైతం రేవంత్ అరాచకాలను అడ్డుకోవడం లేదు. రేవంత్ రెడ్డి, మాణిక్కం ఠాగూర్, సునీల్ కనుగలు కుమ్మక్కు అయ్యారు. ఈ ముగ్గురు పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారు. సర్వే ల పేరు మీద తప్పుడు నివేదికలు ఇస్తున్నారు. పది మంది జీవితాల్లో వెలుగులు నింపాలని రాజకీయాల్లోకి వచ్చా. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేశా. అమరవీరుల బలిదానాన్ని గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. అందుకే కాంగ్రెస్‌లో చేరా. కానీ, టీఆర్ఎస్‌కు ప్రత్యాహ్నాయంగా కాంగ్రెస్ ఎదగలేకపోతోంది. సొంత ముఠాతో కాంగ్రెస్‌ను హస్తగతం చేసుకోవాలని రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ప్రశ్నించే వాళ్లపై ఏఐసీసీకి తప్పుడు నివేదికలు ఇస్తున్నారు. పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేసే మమ్మల్నే అణచివేశారు. ఏడాది కాలంలో నన్ను పార్టీ లో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అందుకే బాధతో కాంగ్రెస్‌ను వీడుతున్నా అని ప్రకటించారు దాసోజు శ్రవణ్.



## కాంగ్రెస్‌లో చేరిన చెరుకు సుధాకర్..

### మునుగోడు రాజకీయం రసవత్తరం

న్యూఢిల్లీ: తెలంగాణ ఇంటి పార్టీ అధినేత చెరుకు సుధాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన హస్తం పార్టీ కండువా కప్పుకున్నారు. చెరుకు సుధాకర్ తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసినట్లు తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రాకను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. చెరుకు సుధాకర్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**కాకపుట్టిస్తున్న మునుగోడు రాజకీయం**

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో మునుగోడులో రాజకీయం రసవత్తరంగా మారింది. ఉపఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిని ఖరారు చేసే విషయంపై కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. చలమల కృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్‌లో ఒకరిని ప్రకటించే యోచనలో ఉంది. ఇవాళ జరిగే మునుగోడు సమావేశంలో అభ్యర్థిని అధికారంగా ప్రకటించే అవకాశముంది.



## బిజెపిలో కష్టపడే వారికి గుర్తింపు

### మహేశ్వరం బీజేపీ ఇన్చార్జ్ శ్రీరాములు యాదవ్

బాలాపూర్, వార్త మిర్రర్ : బీజేపీలో కష్టపడే వారికి సరైన సమయంలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్ఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం – సర్వేల్ గ్రామంలో జరిగిన మండల పార్టీ సమావేశంలో అందెల శ్రీరాములు మాట్లాడుతూ ఆగస్టు 8న బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర చౌటుప్పల్ మండలానికి రానుందనీ తెలిపారు. పాదయాత్ర , బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు . మండలాలు, గ్రామాల్లోని బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చేలా నాయకులు కృషి చేయాలని అందెల శ్రీరాములు యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, మునుగోడు నియోజకవర్గం కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి , సంస్థాన్ నారాయణపురం మండలం అధ్యక్షులు విక్రమ్ యాదవ్ సహా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## నేడు జయశంకర్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ

ఎల్బీనగర్, వార్త మిర్రర్ : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన కోసం నేడు మనసురాబాద్ సహారా రెండవ గేటు వద్ద భూమి పూజ నిర్వహించనున్నట్లు పూలే యువజన సంఘం, ఓబీసీ పీపుల్స్ ఫెడరేషన్ సంస్థల ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ముద్దగొని రామ్మోహన్ గౌడ్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, బిసి ఫిలాసఫర్ చామకూర రాజు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పూలే యువజన సంఘం అధ్యక్షుడు మేడిగ శ్రీధర్ దర్జీ తెలిపారు.

## వెంకట్ రెడ్డికి పొగ పెడుతున్నారా?

రహస్యమేనని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ మొదటి నుంచి కోమటిరెడ్డి సోదరులు విభేదిస్తూ వస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా పలు మార్లు వ్యాఖ్యలు చేసినప్పటికీ, వెంకట్ రెడ్డి మాత్రం కొంతమంది పార్టీ నాయకుల వ్యవహార శైలిపై విమర్శలు చేశారే తప్పిస్తే, పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన దాఖలాలు లేవు. అటువంటి నాయకుల పై రేవంత్ వర్గీయులుగా ముద్రపడిన వారు వ్యక్తిగత విమర్శలు చేయడం పరిశీలిస్తే, కోమటిరెడ్డి ని పార్టీ నుంచి బయటకు సాగనంపడా నికే వారు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నట్లు స్పష్టమవుతుంది.

**మాస్ లీడర్ కోమటిరెడ్డి**

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పోలిస్తే, వెంకట్ రెడ్డి ప్రజాదారణ కలిగిన మాస్ లీడర్ అన్నది నిర్వి వాదాంశం. ఒకవేళ వెంకట్ రెడ్డి గనుక పార్టీని వీడితే, భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో, ప్రత్యేకించి త్వరలోనే ఉప ఎన్నిక జరగనున్న మునుగోడులో కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం వాటిల్లడం ఖాయం. ఇప్పటికైనా రేవంత్ వర్గీయులు వెంకటరెడ్డిని దూరం చేసుకోవాలన్న ఆలోచన మానుకొని , మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్ ఆయన సేవలను ఉపయోగించుకుంటే పార్టీకి మేలు జరుగుతుంది.




## ఉపరాష్ట్రపతి అభ్యర్థి అల్వాకు టీఆర్ఎస్ మద్దతు

### ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపిన మార్గరెట్ అల్వా

సాక్షి, న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్న ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థి మార్గరెట్ అల్వాకు మద్దతునివ్వాలని టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయించారని ఆ పార్టీ పార్లమెంటరీ నేత కె.కేశవరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. లోక్‌సభ, రాజ్యసభకు చెందిన 16 మంది టీఆర్ఎస్ ఎంపీలు అల్వాకు ఓటు వేస్తారని తెలిపారు. కాగా, మార్గరెట్ అల్వా.. సాయంత్రం కేకే నివాసంలో టీఆర్ఎస్ ఎంపీలతో భేటీ అయ్యారు. కేకే, లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావులు పార్టీ ఎంపీలను అల్వాకు పరిచయం చేశారు. తనకు మద్దతు తెలిపినందుకు ఆమె పార్టీ అధ్యక్షుడు కేసీఆర్, ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతున్న మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా కేకే నివాసంలోనే గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా ఆమె ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్‌తో కలసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో.. ఎంపీలు దామోదర్ రావు, కె.ఆర్.సురేశ్‌రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, రంజిత్ రెడ్డి, బీబీ పాటిల్, రాములు, పసునూరి దయాకర్‌లు పాల్గొన్నారు. దేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదని, మతం పేరిట సమాజాన్ని విభజిస్తున్నారని భేటీ అనంతరం కేకే మీడియాతో అన్నారు. దీన్ని తిప్పికొట్టేందుకు తాము అల్వాకు మద్దతిస్తున్నామని తెలిపారు.

# దానకర్ణుడు కోలేటి దామోదర్



### అందరివాడు మనసున్న నాయకుడు
### శత్రువును సైతం ప్రేమించే తత్వం
### ముఖ్యమంత్రి కెసిఆర్ నమ్మకాన్ని నమ్ము చేయని నేత
### అవినీతికి ఆమడదూరం

( ఎ.కె.బాబు )

శ్రమైక జీవనమే ఆయన సౌందర్యం .. చేసే ఆలోచనలో స్పష్టత .. చెప్పే మాటలో ఖచ్చి తత్వం .. అదే ఆయన్ని ముఖ్యమంత్రికి చేరువ చేసింది ఆయనే తెలంగాణ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ కోలేటి దామోదర్ . సగటు జీవిగా ప్రారంభమైన ఆయన జీవన ప్రస్థానం అంచెలంచెలుగా ఎదిగి తెలం గాణ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ స్థాయికి చేర్చింది . ముఖ్యమంత్రి కెసిఆర్ కు అత్యంత సన్నిహితుడిగా మార్చింది . ముఖ్యమంత్రి కెసిఆర్ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజాసంక్షేమం లక్ష్యంగా వడివడిగా అడుగులు వేస్తున్నారు . ఆపన్నులను ఆదుకోవడం , ప్రభుత్వ పథకాలు అర్హులకు సక్రమంగా అందేలా చేయడం , వారు సంతృప్తి చెందడమే ఆయన ఆకాంక్ష . ముఖ్యమంత్రి కెసిఆర్ కు తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పోలీసు గృహ నిర్మాణ సంస్థ లో అవినీతి రహితంగా పని చేసున్న నిత్యకృషీవలుడు కోలేటి దామోదర్ ... జీవితంలో ఏదైనా సాధించాలంటే ఏది కషంకాదంటారు ఆయన . పట్టుదల , దీక్ష ఉంటే సగటు జీవితం నుంచి, ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చుననే దానికి దామోదర్ జీవితమే దర్పణంగా నిలుస్తుంది . విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కంగా పని చేసుకుంటూ మాజీ ముఖ్యమంత్రి కె . రోశయ్యకు ముఖ్య అనుచరుడిగా ముందుకు సాగారు దామోదర్ . రాజకీయాల్లో ప్రత్యర్థులే గాని శత్రువులు ఉండ రు అనేది ఆయన నమ్మకం . పార్టీ ఎదుగుదల లోను , మనిషి ఎదుగుదలలోను అంతరాలు ఉండడం సహజం . ఈక్రమంలోనే రాజకీయం గా విభేదించినప్పటికీ దామోదర్ రాజ కీయ పార్టీలనాయకులతో సన్నిహిత సంబంధా లున్నాయి . స్నేహితులున్నారు . పార్టీలు వేరయిన ప్పటికీ ఒక సామాజిక సమస్యపై స్పందించడం కోసం అందర్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో దామోదర్ చాణక్యనీతి అవలంభిస్తూఉంటారు. విద్యార్థి దశనుంచే రాజకీయాలలోకి రావడం తో దాదాపు 45 ఏళ్ళ రాజకీయ జీవితం లో అనేకమంది మిత్రులున్నప్పటికీ వారు వేర్వేరు పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు . అయినా సరే మిత్రులనైనా , శత్రువులు అయినా అన్నా అంటే నేనున్నాంటూ భరోసా ఇచ్చే మహానేత గా ఎదిగారు దామోదర్ . విద్యార్థి దశ నుంచే క్రియాశీలక రాజకీయాల్లో ముందు భాగాన నిలిచే కోలేటి దామోదర్ చిన్ననాటి కోరిక అంతే మిగిలిపోయి ఉంది .దివంగత మాజీ ముఖమంత్రి కె.రోశయ్య అను చరుడిగా ఉన్న రోజుల్లోనే చట్టసభల ద్వారా ప్రజాసమస్యలు పరిష్కరించి సమానత్వం తీసుకురావాలని అభిలాషించారు . సామాన్య వ్యక్తిగా , ఒక నాయకుడిగా చేసే సేవకు విలువ ఎక్కువ ఉంటుదని ఆయన భావించారు . అప్పటి నుండి ఇప్పటి వరకు ఏనాడు విశ్రాంతి ని కోరుకోలేదు . ఇటీవల ముఖ్యమంత్రి కేసిఆర్ తనను శాసనమండలి సభ్యుడిగా నామినేట్ చేసే అవకాశం కల్పించినప్పటికీ , తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కోసం ఆపదవిని త్యాగం చేశారు దామోదర్ . ఈ సంఘటన ఆయన ఉదార స్వభావాన్ని తేటతెల్లం చేస్తుంది . ప్రత్యక్ష రాజకీయాలలో కెసిఆర్ తనకు అప్ప గించిన బాధ్యతలను నిర్వహిస్తున్నారు .రాజ కీయాలలో ఊపిరి సలపనంత బిజీగా ఉన్న ప్పటికీ సేవా కార్యక్రమం నిర్వహణలో దామో దర్ ముందుంటారు . వేలాది మంది పేదలకు అవసరమైన రూపాలలో తన సేవలందిస్తున్నారు . తన దృష్టికి వచ్చిన ప్రతి సేవా కార్యక్రమం లోను ఆయన పాల్గొంటారు . తనను , ముఖ్య మంత్రి కెసిఆర్ ను నమ్ముకున్న ప్రతి కార్యక అభిమానికి సహాయం చేసే గొప్ప గుణం ఆయన సొంతం . తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏ కార్యక్రమం తలపెట్టిన తన సొంత కార్యక్రమంగా భావించి విజయవంతంగా పూర్తి చేయడంలో శక్తి లేకుండా కృషి చేస్తారు ఆయన . నలభై ఏళ్ళపాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ ఏనాడు పదవులకోసం వెంపర్లలాడలేదు . సుశిక్షితుడైన కార్యకర్తగా పనిచేశారు . అదే ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది . కోలేటి దామోదర్ క్రమశిక్షణ నిజాయితీని గుర్తించిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయనను టిఆర్ ఎస్ లోకి ఆహ్వానించారు . ఆహ్వానించ డమే కాదు . ఆయనకు అత్యంత ప్రాముఖ్యత గల తెలంగాణ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ పదవిలో అధిష్టింపజేశారు . గత అయిదేళ్ళుగా అదే పదవిలో దామోదర్ కొనసాగుతున్నారంటే ఆయన పట్ల కెసిఆర్ కు ఎంత నమ్మకం ఉందో స్పష్టమవుతుంది . జీవిత ప్రస్థానం ప్రారంభం నుండి నేటి వరకు అలుపెరగని శ్రమ , చిత్తశుద్ధి , సేవా ఆస్తిగా నిలిచాయి . సాటి మనిషి కష్టానికి స్పందిస్తారు . కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం ఆయన నైజం.ఆర్యవైశ్యహితానికి దోహదపడేలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వారికి నిత్యం అందుబాటులో ఉంటూ వారితో మమైకమవుతున్నారు దామోదర్ . కష్టాలో ఉన్నవారిని ఆదుకుంటూ వారికి నేను ఉన్నానంటూ అండగా నిలుస్తున్నారు . పోలీసు గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ గా గత అయిదేళ్ళ నుండి తన విధులను పారదర్శకం గా నిర్వహిస్తూఉండడతో ముఖ్యమంత్రి కెసిఆర్ అభినందనలు అందుకున్నారు . తనకు ఇంతటి గుర్తింపు నిచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ దేవుడని చెబుతారు దామోదర్ . కెసిఆర్ ఆదేశాలను తూచ తప్పకుండా పాటి స్తున్నారు . అవినీతి రహితంగా తన విధులను నిర్వహిస్తూ పోలీసు గృహనిర్మాణ సంస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చారు .దామోదర్ ను ఒకటి , రెండు సార్లు కలిస్తే చాలు పేరు పెట్టి పిలిచి యోగక్షేమాలు కనుక్కునే చనువు , చొరవ ఆయన సొంతం . రాజకీయ జీవితం కోసం తన వ్యక్తిగత జీవితాన్ని కూడా పణంగా పెట్టారని ఆయన సన్నిహితులు చెబుతారు . నిజాయితీ , చిత్తశుద్ధి , క్రమశిక్షణ కలిగిన కోలేటి దామోదర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని వారు భావిస్తున్నారు . ఇటువంటి రాజకీయ దురందురిడి నాయకత్వ పటిమకు కాలం కలసి రావాలని చట్టసభలో అడుగుపెట్టే అవ కాశం రావాలని వార్త మిర్రర్ తెలుగు దిన పత్రిక ఆకాంక్షిస్తుంది.!







# ఈఎంఐలు మరింత భారం!

### కీలక రెపో రేటును మరో అరశాతం పెంచిన ఆర్‌బీఐ
### దీంతో 5.4 శాతానికి అప్ మూడు నెలల్లో 1.4 శాతం పెంపు
### మరింత పెరగనున్న గృహ, వాహన, వ్యక్తిగత రుణ రేట్లు
### 2022-23లో 6.7 శాతం వద్దే రిటైల్ ద్రవ్యోల్బణం అంచనా
### జీడీపీ వృద్ధి అంచనా 7.2 శాతం వద్ద యథాతథం



ముంబై: గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు మరింత భారమయ్యేలా రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) కీలక పాలసీ రేట్లను మరోసారి పెంచింది. ధరల కట్టడే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీరేటు.. రెపోను మరో 50 బేసిస్ పాయింట్లు లేదా 0.5 శాతం (100 బేసిస్ పాయింట్లు 1%) పెంచాలని గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించింది. దీంతో రెపో 5.4 శాతానికి చేరింది. మే నెల నుంచి రెపో రేటు 1.4 శాతం పెరిగినట్లయ్యింది. వ్యవస్థలో లిక్విడిటీ (ద్రవ్య లభ్యత)ని తగ్గించి తద్వారా ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయాలన్నది ఈ ఇన్‌స్ట్రుమెంట్ ఉద్దేశం. ఈ ప్రభావంతో బ్యాంకులు కూడా వడ్డీరేట్లను ఇంకాస్త పెంచనుండటంతో రుణాలపై నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు) ఎగబాకనున్నాయి. కాగా, రిటైల్ ద్రవ్యోల్బణం 2022%--%23లో 6.7%గా ఉంటుందన్న అంచనాలను యథాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బీఐ పాలసీ పేర్కొంది. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు విషయంలోనూ అంచనాను యథాతథంగా 7.2 శాతం వద్ద కొనసాగించింది.

### కోవిడ్%--%19 కన్నా పావుశాతం అధికం...

తాజా పెంపుతో రెపో రేటు కరోనా ముందస్తు స్థాయికన్నా పావుశాతం అధికం కావడం గమనార్హం. వృద్ధి మందగమనాన్ని నిరోధించడానికి 2019 ఫిబ్రవరి నుంచి ఆర్‌బీఐ 2020 మే 22 వరకూ మొత్తం 250 బేసిస్ పాయింట్ల రెపో రేటును తగ్గించింది.ఇందులో మహమ్మారి ప్రారంభమైన తర్వాత (2020 మార్చి నుంచి 2020 మే మధ్య) తగ్గింపే 115 బేసిస్ పాయింట్లు. అంటే మహమ్మారికి ముందు వరకూ రెపో రేటు 5.15 శాతంగా ఉంది. 2020, మే 22న రుణ రేటును కనిష్ట స్థాయికి (4 %కి) తగ్గించిన నాటి నుంచి 4% వద్ద రెపో రేటు (వరుసగా 11 ద్వైమాసిక సమావేశాల్లో యథాతథ నిర్ణయం) కొనసాగింది. ద్రవ్యోల్బణం కట్టడిలోనే ఉంటుందన్న భరోసాను ఇస్తూ, వృద్ధే లక్ష్యంగా సరళతర ద్రవ్య పరపతి విధానాన్ని ఆర్‌బీఐ కొనసాగిస్తూ వచ్చింది. నాలుగేళ్ల తర్వాత (2018 ఆగస్టు అనంతరం) మొదటిసారి ఆర్‌బీఐ మే 4వ తేదీన ఆకస్మికంగా రెపో రేటును 0.40 శాతం పెంచింది. జూన్ 8వ తేదీన మరో 50 బేసిస్ పాయింట్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీనితో బ్యాంకులు రుణాలపై వడ్డీ రేట్ల పెంపును షురూ చేశాయి.

### పాలసీ ముఖ్యాంశాలు...

- 2022%--%23లో జీడీపీ 7.2 శాతంగా అంచనా. వరుసగా నాలుగు త్రైమాసికాల్లో 16.2 శాతం, 6.2 శాతం, 4.1 శాతం, 4 శాతం వృద్ధి రేట్లు నమోదవుతాయని పాలసీ భావిస్తోంది.
- రిటైల్ ద్రవ్యోల్బణం 6.7 శాతం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 6.7 శాతంగా అంచనా వేయగా, వరుసగా 2,3,4 (2022 జూలై%--%మార్చి 2023) త్రైమాసికాల్లో 7.1%, 6.4%, 5.8 శాతాలుగా నమోదవుతాయి. 2023%--%24 మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్%--%జూన్) 5%కి ఇది దిగివస్తుంది.
- భారత్ వద్ద ప్రస్తుతం 550 బిలియన్ డాలర్లకుపైగా ఉన్న విదేశీ మారకద్రవ్య నిల్వలు అంతర్జాతీయ ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకోగలిగిన స్థాయిలో ఉన్నాయి. అధిక ఫారెక్స్ నిల్వలు ఉన్న దేశాల్లో భారత్ నాల్గవ స్థానంలో ఉంది.
- వృద్ధి ధోరణి కొనసాగేలా తగిన చర్యలు తీసుకుంటూనే ద్రవ్యోల్బణం నియంత్రణే లక్ష్యంగా సరళ పాలసీ విధానాన్ని ఉపసంహరించుకోవడంపై ద్రవ్య విధాన కమిటీ దృష్టి సారిస్తుంది.
- ఏప్రిల్‌తో ప్రారంభమైన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు 4వ తేదీ వరకూ డాలర్ మారకంలో రూపాయి మారకపు విలువ 4.7 శాతం పతనమైంది. భారత ఆర్థిక వ్యవస్థ స్థూల ఆర్థిక మూలాధారాల బలహీనత కంటే, అమెరికా డాలర్ విలువ పెరగడం వల్ల రూపాయి విలువ మరింతగా క్షీణించింది. అయినా డాలర్ మారకంలో మిగిలిన దేశాలతో పోల్చితే భారత్ కరెన్సీ పటిష్టంగానే ఉంది.
- భారత్‌లోని తమ కుటుంబాల తరపున యుటిలిటీ, విద్య చెల్లింపుల కోసం ఎన్‌ఆర్‌ఐలు భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (బీబీపీఎస్)ను వినియోగించుకునేలా తగిన యంత్రాంగాన్ని రూపొందించనుంది.
- 2021 ఏప్రిల్%--%జూన్ మధ్య దేశానికి వచ్చిన ఎఫ్‌డీఐల పరిమాణం 11.6 బిలియన్ డాలర్లు అయితే, 2022 ఇదే కాలంలో ఈ పరిమాణం 13.6 బిలియన్ డాలర్లకు చేరింది.
- తదుపరి ద్వైమాసిక సమావేశం సెప్టెంబర్ 28 నుంచి 30వ తేదీ మధ్య జరగనుంది.

### డిపాజిట్లను సమీకరించుకోండి!

రుణ వృద్ధికిగాను బ్యాంకులు సెంట్రల్ బ్యాంక్ డబ్బుపై శాశ్వతంగా ఆధారపడ జాల వు. రుణ వృద్ధికిగాను బ్యాంకింగ్ తన సొంత వనరులపై ఆధారపడాలి. మరిన్ని డిపా జిట్లను సమీకరించాలి. బ్యాంకులు ఇప్పటికే రెపో రేట్ల పెంపు ప్రయోజనాన్ని తమ డిపాజిటర్లకు అందించడం ప్రారంభించాయి. ఇదే ధో రణి కొనసాగుతుందని భావిస్తున్నాం. తద్వారా వ్యవస్థలో తగిన లిక్విడిటీ కూడా ఉంటుంది.

**- శక్తికాంత దాస్, ఆర్‌బీఐ గవర్నర్**

### ఐసీఐసీఐ, పీఎన్‌బీ వడ్డింపు..

న్యూఢిల్లీ: ఐసీఐసీఐ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రుణాలపై రేట్లను పెంచుతున్నట్టు ప్రకటించాయి. కీలక రెపో రేటును ఆర్‌బీఐ అరశాతం పెంచుతున్నట్టు ప్రకటించిన రోజే ఈ బ్యాంకులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటును 9.10%కి పెంచింది. పీఎన్‌బీ రెపో ఆధారిత రుణ రేట్లను 7.40% నుంచి 7.90%కి పెంచినట్టు ప్రకటించింది. ఈ నెల 8 నుంచి కొత్త రేట్లు అమల్లోకి వస్తాయని పీఎన్‌బీ తెలిపింది.



### ఆఫీస్‌కు రావడంలేదు..వర్క్ ఫ్రమ్ హోమ్‌కే పరిమితమైన ఐటీ ఉద్యోగులు!

కోవిడ్ కేసులు గణనీయంగా తగ్గడంతో అత్యధికంగా టెలికం, కన్సల్టింగ్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తిరిగి కార్యాలయం నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ విషయంలో ఐటీ కంపెనీల ఉద్యోగుల్లో అత్యధికులు ఇంటి నుంచే పని చేస్తున్నారని ప్రాపర్టీ కన్సల్టెంట్ కొలియర్స్ ఇండియా, కో%--%వర్కింగ్ ఆపరేటర్ ఆఫిస్ సంయుక్తంగా మే%--%జూన్‌లో చేపట్టిన సర్వేలో తేలింది. సర్వే ప్రకారం.. ఫిబ్రవరి నుంచి కోవిడ్ కేసులు క్షీణించడంతో కార్యాలయాలకు ఉద్యోగుల రాక పెరిగింది. ఫలితంగా 34 శాతం కంపెనీలకు చెందిన ఉద్యోగుల్లో 75%--%100 శాతం మంది ఆఫీసులకు వచ్చి (హైబ్రిడ్‌తో కలిపి) విధులు నిర్వర్తిస్తున్నారు. 25 శాతం మంది మాత్రమే కార్యాలయానికి వచ్చి పని చేస్తున్నట్టు 41 శాతం కంపెనీలు వెల్లడించాయి. టెలికం, కన్సల్టింగ్ రంగాల్లో 75%--%100 శాతం, ఐటీ, నూతన తరం సాంకేతిక రంగాల్లో 25 శాతం వరకు ఉద్యోగులు కార్యాలయాలకు తిరిగి వచ్చి విధులు చేపడుతున్నారు.

### వికేంద్రీకరణ విధానం..

హైబ్రిడ్ విధానానికి 53 శాతం కంపెనీలు సై అంటున్నాయి. కార్యాలయాల వికేంద్రీకరణ విధానాన్ని స్వీకరించనున్నట్టు 74 శాతం కంపెనీలు వెల్లడించాయి. వికేంద్రీకరణలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ఫ్లెక్స్ సెంటర్లను అద్దెకు తీసుకోవాలని భావిస్తున్నట్టు 49 శాతం కంపెనీలు తెలిపాయి.పనిచేయడానికి అనువుగా ఉండే ఫ్లెక్సిబుల్ స్థలం మెట్రోయేతర నగరాల్లో 2022 డిసెంబర్ నాటికి రెండింతలకుపైగా అధికమై 55 లక్షల చదరపు అడుగులకు చేరుకుంటుందని అంచనా. వర్క్‌స్పేస్ వ్యూహం కింద 77 శాతం కంపెనీలు ఫ్లెక్స్ స్పేస్‌ను భాగంగా చేసుకుంటాయని కొలియర్స్, ఆఫిస్ వెల్లడించాయి.2022 జనవరి%--%జూన్‌లో 2.75 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో స్థలాన్ని వివిధ కార్యాలయాలు అద్దెకు తీసుకున్నాయి. గతేడాది జనవరి%--%జూన్‌లో ఇది 1.03 కోట్ల చదరపు అడుగులు మాత్రమే. ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ వాటా 13 శాతంగా ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and
Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038